ఈ పండుగ..
పేద ప్రజల పండుగ





జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

మంగళవారం 14 జనవరి 2025





# పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలి

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- 4 పథకాలకు దాదాపు 45 వేల కోట్లకు పైగా ఖర్చు
- ప్రతి గ్రామంలో లబ్దిదారుల వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి
- రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాల అమలుపై సమీక్ష చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాల అమలుపై ఖమ్మం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితీశ్ వి. పాటిల్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం.భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ,లి ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం, మెస్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ చార్జీల పెంపు, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ వంటి అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నా మని, రైతులకు ఇచ్చిన మాట మేరకు 21 వేల కోట్ల - మిగతా8లో

# ఆయకట్టు సాగునీటి సరఫరా చేసే పనులకు ప్రాధాన్యత





- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- యుద్ధ ప్రాతిపదికన సాగునీటి సరఫరా పనులు చేపట్టాం
- ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయాలి
- మంచుకొండ ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి**

ఆయకట్టుకు సత్వరమే సాగునీరు సరఫరా చేసే పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ చేపట్టామని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం రఘునాథపాలెం మండలంలో రూ. 66.33 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న మంచుకొండ చిన్న నీటి ఎత్తిపోతల పథకం ఆన్ లెఫ్ట్ బ్యాంక్ ఆఫ్ ఎన్.ఎస్. ఎల్.బి.సి. నిర్మాణ పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జిల్లా ఇంచార్జ్ - మిగతా3లో

# ఆయకట్టు సాగునీటి సరఫరా చేసే పనులకు ప్రాధాన్యత

-మొదటిపేజీ తరువాయి

మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి శంకుస్థాపన చేసారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం.భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ,లి తక్కువ ఖర్చుతో అధికంగా ఆయకట్టు సాగు పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం కింద 54 కోట్లతో 2400 పైగా ఎకరాల ఆయకట్టు సాగు నీరు అందుతుందని అన్నారు. మంచుకొండ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందుకోబోతున్న రైతులకు డిప్యూటీ సీఎం శుభాకాంక్షలు తెలిపారు. గత పాలకులు చేయలేని పనులను సంవత్సర కాలంలోనే ఇందిరమ్మ రాజ్యంలో మనం అమలు చేశామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షల ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 21 వేల కోట్ల రుణ మాఫీ అమలు చేశామని అన్నారు. జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ వంటి మరో 4 కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

మనం చేపట్టే పనులను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో వ్యవసాయం ప్రాధాన్యంగా ఉందని, ఇక్కడ వ్యవసా యదారిత పరిశ్రమల ఏర్పాటుకు మనమంతా ప్రణాళిక ప్రకారం పని చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు.

కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ,లి 2500 ఎకరాలకు సాగు నీటి సరఫరా చేసేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం 66 కోట్లతో చేపట్టిందని అన్నారు. సాగునీటి వసతి లేని పొలాలకు అపర భగీరథుడై మంత్రి తుమ్మల ప్రత్యేక కృషితో మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయించారని అన్నారు.

ఖమ్మం, నల్గొండ జిల్లాలో ప్రతి ఎకరానికి సాగునీటి సరఫరా చేసేందుకు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, దానికి అనుగుణంగా నిధులు మంజూరు చేసే ఆర్థిక శాఖ మంత్రి మన దగ్గర ఉండటం మన అదృష్టమని అన్నారు.

కార్యక్రమంలో లిరాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మంచుకొండ ఎత్తిపోతల పథకం చాలా మంచి పథకమని, 54 కోట్ల ఖర్చుతో 27 చెరువుల క్రింద 2400 ఎకరాల ఆయకట్టు రావడం చాలా సంతోషకరమని అన్నారు. రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించే పనులకు ప్రాధాన్యత కల్పించామని అన్నారు.

నేడు ఖమ్మం జిల్లా నాయకులు రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని, ముఖ్యమైన శాఖలు ఆర్థిక, వ్యవసాయ, రెవెన్యూ, హౌసింగ్ శాఖ లు మొత్తం ఖమ్మం జిల్లాకు ఉన్నాయని అన్నారు. డిసెంబర్ నెలలో ప్రభుత్వ బాధ్యతలు చేపట్టి ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పని చేస్తున్నామని అన్నారు.

గత పాలకులు కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సీతారామ, మొదలగు భారీ ప్రాజెక్టుల క్రింద 1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి నామమాత్రపు ఆయకట్టు మాత్రమే సాధించారని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి 8500 కోట్లు ఖర్చు చేసిన ఒక్క ఎకరం ఆయకట్టు సాగులోకి రాలేదని అన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడంతో పాటు కొత్త పనులను చేపట్టి ప్రతి ఎకరానికి సాగునీరు సరఫరా చేసే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. వానాకాలంలో ఎన్నడూ లేని విధంగా మన దగ్గర 66.6 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నులలో పండిందని అన్నారు.

భారీ స్థాయిలో పండిన పంటను మద్దతు ధరపై పూర్తి స్థాయిలో కొనుగోలు చేశామని, సన్న రకం ధాన్యానికి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేశామని అన్నారు. రాబోయే 4 సంవత్సరాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సాగునీటి పనులు పూర్తి చేస్తామని, ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందించే సీతా రామ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని అన్నారు

కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి





శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,లి రాష్ట్రంలోని ప్రాజెక్టులను పూర్తి చేసి కాల్వల ద్వారా రైతులకు సాగు నీరు అందించే బృహత్తర బాధ్యతను సాగు నీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీసుకున్నారని అన్నారు. రాబోయే వానాకాలం నాటికి పనులు పూర్తి చేసి సాగునీటి సరఫరా చేసే అవకాశం ఉన్న పనులకు ప్రాధాన్యత క్రమంలో భూ సేకరణ చేయాలని, పనులు చేపట్టి బిల్లుల చెల్లింపు చేయాలని మంత్రి తుమ్మల తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా లిఫ్ట్ కెనాల్ తవ్వితే వైరాకు నీళ్ళు వస్తాయని, లక్షన్నర ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు అవకాశం ఉంటుందని ప్రతిపాదిస్తే వెంటనే కాల్వ పనులకు నిధులు మంజూరు చేశారని మంత్రి తుమ్మల తెలిపారు.



రాబోయే వానా కాలం పంట సీజన్ నుంచి మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద సాగు నీరు సరఫరా చేస్తామని అన్నారు. జులూరుపాడు టన్నెల్ పూర్తి చేస్తే ఖమ్మం జిల్లాలో 10 నియోజకవర్గాలకు గోదావరి జలాలు వస్తాయని అన్నారు. మున్నేరు నదికు వరద వచ్చినప్పుడు లింక్ కేనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ నింపే ప్రతిపాదనలు ఉత్తమ్, భట్టి విక్రమార్క వద్ద ఉన్నాయని, వాటిని వెంటనే మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు.

కరువు వచ్చినా కూడా ఖమ్మం జిల్లా పచ్చదనంగా ఉండేందుకు సీతా రామ ఎత్తిపోతల పథకం పూర్తి కావాలని, తనను ఏ పార్టీ పిలిచినా కూడా ప్రాజెక్టు కోసం మాత్రమే మాట్లాడానని అన్నారు. భారీ మెజార్టీ లతో ప్రజలు తమను గెలిపించు కున్నందుకు ఖమ్మంలో సీతారామ పూర్తి కావాలని, భద్రాద్రి దేవాలయానికి రైల్వే రావాలని, కొత్తగూడెంలో విమానాశ్రయం, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, జాతీయ రహదారి పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల చేత శభాష్ అనిపించు కుంటామని అన్నారు. సాగునీటి సరఫరా కోసం ప్రతిపాదనలు చేయగానే మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని, రాజీవ్ లిఫ్ట్ కెనాల్ మంజూరు చేసినందుకు సీఎం సంబంధిత మంత్రులకు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.

సత్తుపల్లి ట్రంక్ పూర్తి చేయగలిగితే ఈ సంవత్సరం లక్షన్నర ఎకరాల ఆయకట్టు ఆగస్టు 15 లోగా సాగులోకి వస్తుందని, దీనికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం నాగార్జున సాగర్ రెండవ పంట నీళ్లు విడుదల కాకముందే ఉగాది నాటికి పూర్తి చేయించి ఉత్తమ్ కుమార్ రెడ్డి చే ప్రారంభించేలా చేస్తానని అన్నారు.

20 సంవత్సరాలుగా మంత్రిగా తన జీవితంలో ఖమ్మం జిల్లాలోని ప్రతి మండలానికి ఏదో ఒక ప్రాజెక్టు క్రింద సాగు నీరు సరఫరా చేసామని, రఘునాథ పాలెం మండలం కోసం బుగ్గ వాగు ప్రాజెక్టు చేపట్టినప్పటికీ అనివార్య కారణాల వల్ల పూర్తి కాలేదని, ఇక్కడ ప్రాంత ప్రజలకు సాగునీరు అందించేందుకు ప్రతిపాదించిన మంచుకొండ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు.

కార్యక్రమంలో లిరాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, మార్పు కావాలని ప్రజలు భావించి ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత పాలకులు విచ్ఛిన్నం చేసినప్పటికీ, గత సంవత్సర కాలంగా ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ కొన్ని హామీలను నెరవేర్చామని, రెండవ సంవత్సరంలో ప్రజల అభీష్టం మేరకు నూతన రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు.

ప్రజలకు సాగునీటి సరఫరా చేసే ప్రాజెక్టులపై గత పాలకులకు పట్టులేదని, ఇందిరమ్మ రాజ్యంలో రఘునాథపాలెం మండల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామని, అందులో భాగంగా ఇక్కడి పొలాలకు సాగు నీటి సరఫరా కోసం మంచుకొండ ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టు ప్రభుత్వం చేపట్టిందని అన్నారు.

కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ,4 చక్కని పథకాలను ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేయబోతుందని, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాలను చేపడుతోందని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆలోచన మేరకు ఖమ్మం అర్బన్, రఘునాధపాలెం మండలాల్లో సాగు నీరు సరఫరా అవుతుందని అన్నారు.

కార్యక్రమంలో లిమహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్ మాట్లాడుతూ, తుమ్మల నాగేశ్వరరావు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సాగు నీటి సరఫరా చేసేందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో మంచుకోండ ఎత్తిపోతల పథకం చేపట్టారని అన్నారు. ప్రజల ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేసిందని, త్వరలోనే రైతు భరోసా , రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు అమలు చేయబోతుందని అన్నారు.

ఈ సమావేశంలో ఖమ్మం సీపీ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రజలకు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు

-వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్.



కారేపల్లి, జనవరి 13,ప్రజా జ్యోతి: తెలుగు సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా ప్రతీ ఇంటిలో పండుగ సంబరాలు నింపే సంక్రాంతి పర్వదినం సందర్భంగా వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సోమవారం సింగరేణి మండల ప్రజలందరికీ నేడు సంక్రాంతి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటా పచ్చని తోరణాలు,రంగవల్లులు అలంకరించుకుని ప్రజలంతా సంతోషాలు పంచుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పాడిపంటలతో రైతులు ఉల్లాసంగా ఉండాలని,కార్మికులు,ఉద్యోగులు,అన్ని వర్గాల ప్రజలు ఈ పండుగను సుఖసంతోషాలతో జరుపుకుని భోగభాగ్యాలు, ఆయురారోగ్యాలు పొందాలని ఆయన కోరారు.సాంప్రదాయ పూజలతో,కుటుంబ సమేతంగా పండుగ వేడుకలు జరుపుకుని ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూన్నని పేర్కొన్నారు.

## ప్రజలందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు

-రాష్ట్రగిడ్డంగులసంస్థచైర్మన్.రాయల.నాగేశ్వరరావు



పాలేరు జనవరి13 ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే అచ్చ తెలుగు పండుగని,పంటల పండుగలైన భోగి, సంక్రాంతి, కనుమ, అందరి జీవితాల్లోసుఖసంతోషాలను, శ్రేయస్సును, ఆయురారోగ్యాలను, తీసుకురావాలని ఆకాంక్షించారు.భోగి మకర సంక్రాంతి పర్వదినాలకు మన సంస్కృతిలో గొప్ప ప్రాముఖ్యత ఉందన్నారు. భోగి మంటలు. రంగ వల్లులు. హరిదాసుల కీర్తనలు.గంగిరెద్దుల ఆటలు.గాలిపటాల సందళ్లు,పైరుపచ్చల కళకళలు.రైతు లోగిళ్లలో ధాన్యం రాసులు. పిండి వంటల ఘుమఘుమలు. బంధుమిత్రుల సందళ్లతో కనువిందు చేసే మన అందరి పండుగ సంక్రాంతి అని అన్నారు..ఈ శుభ సందర్భంగా సమాజంలో ప్రేమ, ఆప్యాయత, సోదర భావం, సౌభ్రాతత్వం, వెల్లివిరియాలని పేర్కొన్నారు.

# పేదోడు అయితే చాలు...!





-కులం, మతం చూసి సంక్షేమ పథకం ఇవ్వం

-ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో అత్యధిక ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే

-రాబోయే నాలుగు ఏళ్ళల్లో 20 లక్షల ఇళ్లు లక్ష్యం

-ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమం నిరంతర ప్రక్రియ

-తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

-కూసుమంచిలో నమూన ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం

పాలేరు జనవరి13 ప్రజా జ్యోతి కులం లేదు. మతం లేదు. ఏ పార్టీ అని అడగం సంక్షేమం ఇస్తే వచ్చేసారి మా పార్టీకి ఓటు వేయాలనే నిబంధన పెట్టం.కేవలం పేదోడు అయితే చాలు ఇందిరమ్మ రాజ్యంలో అమలు చేసే ప్రతీ సంక్షేమ పథకానికి అర్హుడేనని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచిలోని మండల ఆఫీస్ కంప్లెక్స్ లో నిర్మించిన నమూన ఇందిరమ్మ ఇళ్లు ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు ఎంత ఆనందంగా ఉన్నారో ఈ ఆనందం ప్రతిరోజు ఇలానే ఉండే విధంగా ఆ దేవుడు వారిని దీవించాలన్నారు. 2004 నుంచి 2014 వరకు ఇందిరమ్మ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఈనాటి తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ఇళ్లు పేదలకు కట్టించి ఇచ్చిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిదేనన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇల్లు. ఇందిరమ్మ ఇల్లు అంటేనే ఇందిరమ్మ ప్రభుత్వం అని పేర్కొన్నారు. ప్రజలు మార్పు కావాలని తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకొని ఒక సంవత్సరం పూర్తయి రెండో సంవత్సరంలోకి వచ్చామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏందో ప్రతి తెలంగాణ బిడ్డకు తెలుసని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆనాడు పెద్దలు ఎలా కొల్లగొట్టారో తెలుసని అయినా కూడా ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఇచ్చిన ప్రతీ హామీని తెలంగాణ బిడ్డకు ఇస్తూ ఎక్కడా తెలంగాణలో పేదవాడు ఇబ్బంది పడొద్దు అని పేదవాడు కుటుంబం ఆనందంగా ఉండాలని తహతహలాడుతూ ఈనాటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లమీద ఈ ప్రభుత్వం ఎంత చిత్త శుద్ధితో ఉందో చెప్పడానికి మొదటి విడతగా మొదటి సంవత్సరంలోనే నాలుగున్నర లక్షల ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా నిర్మించాలని ఒక దృఢ సంకల్పంతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి తక్కువలో తక్కువ 3500 ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం ఉన్నంతవరకు సంక్షేమం అనేది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. జనవరి 26 నుంచి పేదలు మెచ్చే మరో నాలుగు సంక్షేమ హామీలు అమలు కాబోతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ ఒకటే చెప్పదలుచుకున్నానని తెలంగాణ రాష్ట్రంలో ఉండే పేద వాడి కల నెరవేర్చడం కోసం అర్హులైన ప్రతీ పేదవాళ్ళకి ఈ ఇందిరమ్మ రాజ్యం రాబోయే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇల్లు కట్టాలని చిత్తశుద్ధితో ఉన్నట్లు చెప్పారు. ఎన్ని ఒడిదూడుకులు ఎన్ని ఇబ్బందులు ఎన్ని కుట్రలు కుతంత్రాలు జరిగిన పేదవాడి ముఖములో ఆనందం చూడటం కోసం పేదవాడి కల నెరవేర్చడం కోసం పేదవాడు కూడా ఒక గూడుని ఏర్పాటు చేయడం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని హామీ ఇచ్చారు. రియల్ ఎస్టేట్ కి మార్చిన భూములు తప్ప వ్యవసాయానికి యోగ్యమైన ఎన్ని ఎకరాలు ఉన్నా ఆనాటి ప్రభుత్వం సంవత్సరానికి 10000 ఇస్తే ఈనాడు ఇందిరమ్మ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా 12 వేల రూపాయలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అది పది లక్షలా, 15 లక్షల ఎన్ని లక్షలు అనేది కాదు ఎన్ని కార్డులు అయినా ఇస్తామని తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వము చేయని విధంగా భరోసా కార్యక్రమం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ప్రతి సంవత్సరం పన్నెండు వేల రూపాయలు ఇచ్చే కార్యక్రమాన్ని రెండు విడుతలుగా శ్రీకారం చుట్టబోతున్నమన్నారు. అనంతరం కూసుమంచి మండలంలోని దుబ్బ తండాలో ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్, ఖమ్మం ఆర్డీఓ, హౌసింగ్ ఈ ఈ, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదాదేవి కళ్యాణ మహోత్సవం

సత్తుపల్లి జనవరి13 ప్రజా జ్యోతి. మండల పరిధిలోని రేజర్ల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో సోమవారంప్రముఖ ప్రవచనకర్త, ఉపన్యాసరత్న,శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య స్వామి ఆధ్వర్యంలో ధనుర్మాసం ఉత్సవాలు గోదా రంగనాథ కళ్యాణ మహోత్సవంతో వైభవంగా ముగిశాయి. మొదట అమ్మవారికి సారె తీసుకొని,కోలాట బృందంతో ఊరేగింపుగా వచ్చి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభోగంగా జరిపించారు. నెలరోజులపాటు శ్రద్ధాశక్తులతోజరుపుకున్న ఈ ధనుర్మాసం, గోదాదేవి మానవజాతికి చూపించిన ఒక మంచి మార్గమని, దీనిని ఆచరించిన వారు ఈ లోకంలో చక్కటి సుఖశాంతులు ఆనందాన్ని పొందుతారని అన్నారు. ఈ శరీరం వదిలాక భగవంతుడిని చేర్చడానికి ఇంతకంటే ఉత్తమమైన మార్గం మరొకటి లేదని, నిరూపించినటువంటి తల్లి గోదాదేవి అని ప్రముఖ ప్రవచనకర్త రామకృష్ణ ఆచార్య స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆచార్యుల భగవంతుడి యొక్క మంగళ శాసనాలు పొందారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా భోగి సంబరాలు









మధిర ఆర్సి ప్రజా జ్యోతి

మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో స్విమ్మింగ్ సభ్యులందరూ చెరువు కట్ట మైసమ్మ స్విమ్మింగ్ గాటు వద్ద అంగరంగ వైభవంగా భోగి సంబరాలు నిర్వహించడం జరిగింది.ముందుగా మహిళలందరూ ముగ్గులతో అలంకరించి భోగి మంటలు వెలిగించి పిల్లలు పెద్దలు ఆనందోత్సవాలతో అందరూ కలిసి కోలాటం నృత్యాలు చేస్తూ సందడి చేశారు.అనంతరం చిన్న పిల్లలకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెయిన్బో రాంబాబు మాట్లాడుతూ ఆంధ్ర తెలంగాణలో సంప్రదాయ బద్దంగా మూడు రోజులు నిర్వహించే సంక్రాంతి పండుగను మా మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగిమంటలతో వేడుకను ప్రారంభించి చిన్నపిల్లలకు భోగి పళ్ళు పోసి దీవించడం జరుగుతుంది.ఈ పండుగను ప్రతి సంవత్సరం స్విమ్మింగ్ సభ్యులందరూ కులమతాలకు అతీతంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆటపాటలతో వేడుక నిర్వహించడం చాలా సంతోషంగా ఉంటుంది అని అన్నారు.తదనంతరం సభ్యులందరికీ అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో స్విమ్మింగ్ సభ్యులందరూ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# అనతి కాలంలోనే నా మీద ప్రేమ చూపించిన ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

-తాంద్ర వినోద రావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

అనతి కాలంలోనే నా మీద ప్రేమ అదర అభిమానాలు చూపించి, బీజేపీ నుండి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన నన్ను అక్కున చేర్చుకున్న ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు. ఈ సంక్రాంతి పండుగ మీ ఇంట్లో భోగభాగ్యాలు ప్రసాదించాలని ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రజలు, రాష్ట్ర ప్రజలు అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని.. ఈ పండుగ దినాన కుటుంబ సభ్యులతో ప్రేమాను రాగాలు పంచుకుంటూ కొత్త కాంతులు మీ జీవితాలలోకి ప్రవేశించాలని సంతోషంగా ప్రశాంతమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.



# టీచర్స్ కాలనీ నందు భోగి పండుగ సంబరాలు





మధిర ఆర్సి ప్రజా జ్యోతి

స్థానిక టీచర్స్ కాలనీ సుందరయ్య నగర్ నందు భోగి పండుగను పురస్కరించుకొని కాలనీవాసులు తెల్లవారుజామున పిల్లాపాపలతో భోగి మంటలను వేసి ఆనందించారు. అనంతరం అదే భోగి మంటలలో కాచిన తేనీటిని అందరూ స్వీకరించి భోగి పండుగ శుభాకాంక్షలు తెలియ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దేవరకొండ లక్ష్మణ బాబు, వెలగపూడి హనుమంతరావు,ఉపాధ్యక్షులు యరమల వెంకటేశ్వర రెడ్డి, మరియు సలహాదారులు వై వి పున్నా రెడ్డి, పోతురాజు కృష్ణయ్య, తోటనరసింహారావు కాలనీవాసులు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

# పండగ పూట కుటుంబంలో విషాదం

-బయ్యారం రోడ్డు ప్రమాదంలో తమ్ముడు మృతి, అన్నకు తీవ్ర గాయాలు



మధిర ఆర్సి ప్రజా జ్యోతి

మధిర ఎస్సీ కాలనీకి చెందిన కొమ్ము దుర్గాప్రసాద్, అజయ్ ఇద్దరు అన్నదమ్ములు..మధిర నుండి బైక్ పై వస్తుండగా బయ్యారం సమీపంలో వీరిని మట్టి లోడుతో వెళ్తున్న టిప్పర్ లారీ ఢీకొట్టింది. తమ్ముడైన దుర్గాప్రసాద్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా...అన్న అజయ్ కు తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు..కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గంగారం ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

సత్తుపల్లి



జనవరి13 (ప్రజా జ్యోతి.

గంగారం గ్రామ ప్రజలందరూ సంక్రాంతి పర్వదిన సందర్భంగా ప్రతి ఒక్కరు, సుఖ సంతోషాలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లి, తులతూగాలని మాజీ వైస్ ఎంపీపీ, గంగారం గ్రామ ప్రజల ఆరాధ్య దైవం అయిన దాసరి వెంకట్రామిరెడ్డి (చిట్టి నాయన) లు సోమవారం తెలిపారు. గంగారం, రామానగరం, రామ గోవిందపురం,పాకలగూడెం గ్రామాల ప్రజలు,అందరిపై చెడుతొలిగి పోయి మంచి తో అభివృద్ధి చెందాలని ఆయన ప్రజలకు ఆకాంక్షించారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన

-బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ

ఖమ్మం(ప్రతినిధి)ప్రజాజ్యోతి



స్థానిక ఖమ్మం జిల్లా బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన ఉడు బసవయ్యలు వాడ వాడ తిరుగుతూ ప్రతి వాకిలి ఇంట్లో తమ వద్ద ఉన్న గంగిరెద్దులను ఆడిస్తూ అలరిస్తూ సంతోష్ పెడతారు. అలాగే ప్రతి మహిళ ప్రతి వాకిట రంగురంగుల ముగ్గులతో వాకిళ్లను అలంకరించి ప్రతి ఇంట పిల్ల పాపలతో సంతోషంగా గడుపుతారు. ఇలాగే ఎల్లప్పుడూ గడపాలని సంక్రాంతి పర్వదినాన ప్రజలకు నా మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాను అని అన్నారు.

## ఘనంగా భోగి వేడుకలు

సత్తుపల్లి జనవరి13 ప్రజా జ్యోతి.



సంస్కృతికి, సాంప్రదాయాలకి ప్రతీక అయిన,సంక్రాంతి పండుగను పట్టణ గ్రామాలలో మొదటి రోజు భోగి పండుగను ప్రజలందరూ ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున మహిళలు పెద్ద ఎత్తున గుమ్మాల ముందు ముగ్గులు పెట్టి,గొబ్బెమ్మలను, భోగిపళ్ళను ఏర్పాటు చేసుకొని అందంగా అలంకరించుకున్నారు. తెల్లవారుజామునే అందరూ సమూహంగా ఏర్పడి,పెద్ద ఎత్తున భోగిమంటలు ఏర్పాటు చేసుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు భోగి మంటలు చుట్టూ ఆటపాటలతో ఆనందంగా గడిపినారు.

# ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ఘనంగా ముగ్గుల పోటీలు

కారేపల్లి, జనవరి 13,(ప్రజా జ్యోతి :



సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోగల సామ్యతండ గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నందు ఆలయ చైర్మన్ ధరావత్ కళ్యాణ్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సంక్రాతి పండగ సందర్భంగా ఘనంగా ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పండగ సంస్కృతులను, ఆచార వ్యవహారాలను, ముగ్గుల రూపంలో తీర్చిదిద్దుతూ చక్కని సందేశాలను ఇచ్చారు.అనంతరం సింగరేణి మండల ప్రెస్ క్లబ్ వారిచే ముగ్గుల పోటీలో గెలుపొందిన వారిని ఎంపిక చేయడం జరిగింది. ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేయగా, ముగ్గులలో మహిళా మణులు చూపించిన వారి నైపుణ్యాలను గుర్తిస్తూ ప్రెస్ క్లబ్ తరపున మరో మూడు బహుమతులను ప్రకటించారు. వారి ప్రకటనతో ఆలయ కమిటీ సభ్యులు ప్రెస్ క్లబ్ కు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# దగ్గుల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా భోగి వేడుకలు

తల్లాడ, జనవరి 13 (ప్రజా జ్యోతి న్యూస్):



తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ దగ్గుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం తెల్లవారుజామున కుటుంబ సమేతంగా భోగిమంటలు వేసి ఆనందంగా గడిపారు. కులమతలకు అతీతంగా అందరూ కలిసి వేడుకలను జరుపుకున్నారు. స్థానిక గ్రామస్తులు, యువకులు, మహిళలు భోగిమంటల వేడుకల సంబరాలు చేసుకున్నారు. డూ డూ బసవన్న ఆటలు, గంగిరెద్దుల నృత్యాలు, సంక్రాంతి గేయాలతో ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రజలందరూ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ ఆయన పేరుపేరునా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొక్కా కృష్ణార్జున రావు, పోలేపల్లి నాగేశ్వరావు, గుడిపల్లి సత్యం, మొక్క సత్యనారాయణ.పెరిక రాము, అయ్యప్ప, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



# పంటకాలువల్లో చెత్తను తొలగించిన కాంగ్రెస్ నాయకులు రైతులు

తల్లాడ, జనవరి 13 ( ప్రజా జ్యోతి న్యూస్ ):



తల్లాడ మండలంలోని సిరిపురం మేజర్ కాలువపై గల తెలగవరం మైనర్ కాలువలో నీళ్లు పోకుండా చాలా అధ్వానంగా ఉంది. మిర్చి, మొక్కజొన్న , వరి పంటలు సాగు చేసింది రైతులు అనేక అవస్థలు పడ్డారు. ఈ సమస్యను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ , మారెళ్ళ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో కాలువ ఇరువైపుల ఉన్న చెట్లను తొలగించి, కాలవ లోపల ఉన్న చెట్లను, గుర్రపు డెక్క, తూటికాడ పేరుకుపోయి ఉన్న పాచిని చెత్తను చైన్ మిషన్ తో రైతులు సమక్షంలో దగ్గర ఉండి కాలువ పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, బిల్లుపాడు రైతులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు ఎంఎల్ఏ మట్టా

**సత్తుపల్లి జనవరి13 ప్రజా జ్యోతి.**

తెలంగాణ రాష్ట్ర ప్రజలు అత్యంత ప్రత్యేకంగా జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగ అని, సంక్రాంతి పండుగ నాడు ప్రతి ఇంటిలో సంతోషాలు వెదజల్లుతాయని, రైతు పండించిన ధాన్యం తన ఇంటికి వచ్చిన వేళ ఆనందాలు ఉంటాయని, ఈ పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టారాగమయి దయానంద్ తెలిపారు. ప్రతి ఇంటా ఆనందం ఉండాలని, ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో తులతూగాలని, అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పిల్లలు,పెద్దలు చైనా మాంజాలు వాడ వద్దని చాలా జాగ్రత్తలు పాటించాలి అని, నిర్లక్ష్యం చేయడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని,చైనా మాంజా వాడకుండా సంక్రాంతి వేడుకలను కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని వారు సూచించారు.





# విప్పిరిశెట్టి నేత్రదానం

**పెనుబల్లి, జనవరి 13, ప్రజాజ్యోతి:**

పెనుబల్లి మండలం ఎడ్లబంజర గ్రామానికి చెందిన విప్పిరిశెట్టి లక్ష్మయ్య వయసు 55వ సంవత్సరం ఆదివారం రాత్రి అకస్మాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించినారు. అనంతరం వారి కుమారులు అయిన వెంకటేశ్వరరావు శివకుమార్లు తన తండ్రి లక్ష్మయ్య రెండు కళ్ళు దానం చేయుటకు నిర్ణయించుకొని శ్రీ రాజ సాయి మందిరం వ్యవస్థాపకులు జన్నారెడ్డి విజయ నర్సింహరెడ్డి కి తెలపగా వారు ఖమ్మం నుండి నేత్ర సహాయంతో టెక్నీషియన్ అంబేద్కర్ వచ్చి విప్పిరిశెట్టి లక్ష్మయ్య రెండు నేత్రాలను సేకరించి నేత్రనిధికి పంపడం జరిగింది. కళ్ళు లేని ఇద్దరు అభాగ్యులకు లక్ష్మయ్య కళ్ళు ఉపయోగింపబడతాయని, చూపును ఇచ్చి లక్ష్మయ్య కళ్ళు లేని వారికి దేవుడయ్యాడని చనిపోయిన వారి కళ్ళు దానం చేయండి మరో ఇద్దరికి చూపునివ్వండి అని జెన్నారెడ్డి తెలిపారు. లక్ష్మయ్య కళ్ళు దానం చేసినందుకు కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేసి అభినందించి వారికి ఓదార్పునిచ్చినారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య సోదరులు విప్పిరిశెట్టి రాము, శ్రీను వారు బంధువులు ఉన్నారు.



# స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేతగా బొప్పారం

**-రన్నర్ఆఫ్ గా కాకరవాయి జట్టు.**



**తిరుమలాయపాలెం, జనవరి 13, ప్రజా జ్యోతి :**

కాకరవాయి గ్రామంలో మూడు మండలాల స్థాయిలో 15 రోజులపాటు పాటు కాకరవాయి అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జస్వంత్, చరణ్ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ పోటీలు జరిగాయి. ఈ పోటీలు సోమవారం సాయంత్రం తో ముగిశాయి. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన బొప్పారం , ద్వితీయస్థానంలో నిలిచిన కాకరవాయి జట్టుకు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ మొదటి బహుమతి దాతగా 20 వేల రూపాయలు ప్రకటించారు, రెండవ బహుమతి మాల్సూర్, మూడవ బహుమతి కుమార్ మెడికల్ వారు అందజేశారు.అనంతరం బిజెపి మండల వైస్ ప్రెసిడెంట్ ఇందూరు మహేష్, నల్లగట్టు శ్రీనివాస్ లు కలిసి వారి ఇరువురి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విన్నర్ జట్టుకు రూ. 20 వేల నగదుతో పాటు ట్రోఫీని, రన్నర్ జట్టుకు రూ.12 వేలు నగదుతో పాటు ట్రోఫీని అందించారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ మోహన్ గెలుచుకోగా, బెస్ట్ బ్యాట్స్మెన్ ఉడుగుల నరేష్, బెస్ట్ బౌలర్ నల్లగట్టు నాగేష్, బెస్ట్ కిపర్ కుమారస్వామి దక్కించుకున్నారు. అనంతరం ముప్పారం ఉపసర్పంచ్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ యువతను ఉత్సాహ పరిచేందుకు క్రీడలు దోహదపడతాయని, పాల్గొన్న అన్ని జట్లు ప్రదర్శించిన ఉత్సాహం, క్రీడా స్ఫూర్తి నిజంగా అభినందనీయమన్నారు. విజేతగా మొదటి బహుమతి గెలుపొందినందుకు బొప్పారం జట్టుకు, అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు అన్ని జట్లకు హృదయపూర్వక అభినందనలు అని అన్నారు. అనంతరం అంబేద్కర్ యూత్ మూడు మండలాల స్థాయిలో నిర్వహించిన యువతను, సహకరించిన ప్రతీ ఒక్కరినీ టోర్నీ మేనేజ్మెంట్ వారు అభినందించారు.

# బహుమతులు ప్రధానం చేసిన కొమ్మినేని ప్రభాకర్, విద్యాసాగర్



**తల్లాడ, జనవరి 13 (ప్రజా జ్యోతి న్యూస్):**

సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి అంజనాపురం మాజీ సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్, ఎంపీటీసీ ప్రభాకర్ రావు బహుమతులను ప్రధానం చేశారు. సోమవారం గ్రామ పెద్దల కొమ్మినేని ప్రభాకర్ రావు, విద్యాసాగర్ తో పాటు గురిజాల వెంకటయ్య, గురిజాల రామారావు, బండారుపల్లి రామారావు, కేతినేని చలమయ్య సహకారంతో పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతిగా ఆవుల నవనీత, రెండవ బహుమతిగా వి లక్ష్మీ, ప్రసన్న మూడవ బహుమతిగా అంకోలు శ్రీలత గా నిర్ణయించారు. ముగ్గులు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో భూక్యా శీను, అంకోలు కోటేశ్వరావు, అంకోలు శ్రీనివాసరావు, నునావత్ జగన్, కేతినేని వాణి, రేపాకుల ధనలక్ష్మి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అత్యాశకు పోయి ఆగం కావొద్దు

**-పండుగను కుటుంబసభ్యులతో జరుపుకోవాలి**

**-ఎస్సై డి హరిత**

**కల్లూరు జనవరి 13 (ప్రజా జ్యోతి న్యూస్):**



సంక్రాంతి పండుగను సంతోషంగా తమ కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని, అత్యాశకుపోయి ఆగం కావద్దని ఎస్సై డి హరిత మండల ప్రజలకు తెలియజేశారు.యువత కోడిపందాలు,పేకాట,జూదం తదితర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఒక్కసారిగా సంపాదించాలనే అత్యాశకు పోయి బెట్టింగులు, పందాలకు పాల్పడితే కుటుంబాలు చిందరవందర అవుతాయని ఆమె అన్నారు.కష్టపడిన సొమ్ముకే విలువ ఉంటుందని,ఎవరూ కూడా డబ్బు వస్తుందనే అత్యాశకు పోయి జీవితాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని సూచించారు. యువత మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని,చట్టాలు కఠినంగా ఉన్నందున జాగ్రత్తగా ఉండాలన్నారు.పండుగ పూట సంతోషంగా కుటుంబ సభ్యులతో, పిల్లలతో ఆనందోత్సాహాల నడుము ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా మండల ప్రజలకు ఆమె సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# అత్యాశకు పోయి జీవితాలను నాశనం చేసుకోవద్దు

**-పండుగను కుటుంబసభ్యులతో జరుపుకోవాలి..**

**-తల్లాడ ఎస్సై కొండలరావు సూచన..**

**తల్లాడ, జనవరి 13 (ప్రజా జ్యోతి న్యూస్):**



సంక్రాంతి పర్వదినాన్ని ప్రతిఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని తల్లాడ ఎస్సై కొండలరావు సూచించారు. యువత కోడిపందాలు, పేకాట, జూదం తదితర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఒక్కసారిగా సంపాదించాలనే అత్యాశకు పోయి బెట్టింగులు, పందేలకు పాల్పడితే కుటుంబాలు చిందరవందర అవుతాయని అన్నారు. కష్టపడిన సొమ్ముకే విలువ ఉంటుందని, ఎవరూ కూడా డబ్బు వస్తుందనే అత్యాశకు పోయి జీవితాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని సూచించారు. యువత మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని, చట్టాలు కఠినంగా ఉన్నందునా జాగ్రత్తగా ఉండాలన్నారు. పండుగ పూట కుటుంబ సభ్యులతో పిల్లాపాపలతో ఆనందోత్సాహాల నడుము ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోండి

**-జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి**

**కల్లూరు జనవరి13(ప్రజా జ్యోతి):**



తెలంగాణ రాష్ట్ర ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి అత్యంత సంతోషంగా జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగ అని,సంక్రాంతి పండుగ ప్రతి ఇంటిలో సంతోషాలు వెల్లువిరియాలని,రైతు పండించిన ధాన్యం తన ఇంటికి వచ్చిన వేళ ఆనందాలు ఉంటాయని,ఈ పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు ప్రజలకు తెలియజేశారు.ప్రతి ఇంటా ఆనందం ఉండాలని, ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో తులతూగాలని,అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పిల్లలు,పెద్దలు చైనా మాంజాలు వాడ వద్దని చాలా జాగ్రత్తలు పాటించాలి అని, నిర్లక్ష్యం చేయడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని,చైనా మాంజా వాడకుండా సంక్రాంతి వేడుకలను కుటుంబ సభ్యులతో కలసి సంతోషంగా జరుపుకోవాలని ఆయన అన్నారు.

## కూసుమంచి మండల ప్రజలకు సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

**-కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు బెజవాడ శ్రీకాంత్**

**పాలేరు, జనవరి13,ప్రజా జ్యోతి**




తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా ప్రతి ఇంటిలో పండుగ సంబరాలు నింపే సంక్రాంతి పర్వదినం సందర్భంగా కూసుమంచి ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్ సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు, ప్రతి ఇంటా పచ్చని తోరణాలు, రంగవల్లులు అలంకరించుకుని ప్రజలంతా సంతోషాలు పంచుకోవాలని ఆకాంక్షించారు. పాడిపంటలతో రైతులు ఉల్లాసంగా ఉండాలని, కార్మికులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు ఈ పండుగను సుఖసంతోషాలతో జరుపుకుని భోగభాగ్యాలు సంపాదించాలని ఆకాంక్షించారు. సాంప్రదాయ పూజలతో, కుటుంబ సమేతంగా పండుగ వేడుకలు జరుపుకుని ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని కోరుకుంటూ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు.

## పాడిపంటలు సమృద్ధిగా పండాలి

**-ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు**
**-జీళ్ళచెర్వు మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న**

**పాలేరు, జనవరి13 (ప్రజా జ్యోతి)**



పాడి పంటలు సమృద్ధిగా పండి మకర సంక్రాంతి ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండి సుఖ శాంతులతో జీవించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జీళ్ళచెర్వు మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న ఆకాంక్షించారు. ఈ మేరకు సోమవారం సంక్రాంతి, కనుమ, పండుగ శుభాకాంక్షలు తెలిపారు.కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు లకు కార్యకర్తలకు ప్రజలకు రైతులకు యువకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు . తెలుగు పండుగలో సంక్రాంతి పండుగ చాల ముఖ్యమైన పండుగ అని, సంక్రాంతి అంటే నూతన కాంతి అని, సంక్రాంతి పండుగ అంటే సూర్యుడు ఒక రాశి నుండి మరొక రాశి లోకి ప్రవేశిస్తాడని అర్థంఈ సంవత్సరం రైతులందరూ పాడి పంటలతో ప్రతి ఇంట ధాన్య రాశులతో సుఖసం తోషాలతో వీరసిలలని కోరదమైనది. ముఖ్యంగా యువకులు, పిల్లలు గాలిపటాలు ఎగరవేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరడమైనది ప్రమాదకరమైన చైనా మాంజ వాడకూడదని యువకులకు కాసాని వెంకన్న విజ్ఞప్తి చేశారు.

# విఘాత శక్తుల పట్ల అప్రమత్తం ఉండాలి

**-మాణిక్యారంలో ఐద్వా పోటీలు.**
**-ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ.**

**కారేపల్లి, జనవరి13,ప్రజా జ్యోతి:**






ఐక్యతకు విఘాతం కల్గించే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగ్గు రమణ, మండల కార్యదర్శి కొండెబోయిన ఉమావతి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెరుగ్గు సత్యనాయణ, కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. సంక్రాంతి సందర్భంగా సోమవారం సింగరేణి మండలం మాణిక్యారంలో ఐద్వా ఆధ్వర్యంలో అమరజీవి రేపాకుల లాలయ్య స్మారకార్థం ముగ్గులు, పాటలు, నృత్య పోటీలను నిర్వహించారు. లాలయ్య చిత్రపటానికి నాయకులు నివాళ్ళు అర్పించి, ముగ్గుల పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పల్లెలో ఐక్యతకు చిహ్నాంగా నిలుస్తుందన్నారు. కులమత తారతమ్య భేదాలు లేకుండా కలిసి కట్టుగా సంబురాలు జరుపుకోవటం అభినందించదగిన విషయమని కొనియాడారు. ఇదే ఐక్యతను గ్రామస్తులు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు మేకల వీరయ్య, రేపాకుల వీరభద్రం, పోతర్ల నాగేశ్వరరావు, వీరబాబు తదితరులు

# ఈ పండుగ.. పేద ప్రజల పండుగ

**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**-కూసుమంచి క్యాంపు కార్యాలయంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు.**
**-పంచెకట్టుతో సతీసమేతంగా వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి**

**పాలేరు జనవరి13 ప్రజా జ్యోతి**







భోగి వేడుకలు అంబరాన్నంటాయి. పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు. భోగి పండుగ నేపథ్యంలో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేకువజాము నుంచే సందడి మొదలైంది. క్యాంపు కార్యాలయంలోనూ సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీసమేతంగా హాజరయ్యారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించారు. మంత్రి దంపతులు ప్రత్యేక పూజలు భోగిమంటలు, హరిదాసుల కీర్తనలు, గిరిజన నృత్యాలు, డప్పు చప్పులతో భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇక్కడ జరిగిన కార్యక్రమాలను మంత్రి శ్రీనన్న, మాధురి దంపతులు, ఎంపీ రఘురాం రెడ్డి ఆసక్తిగా తిలకించారు.మంత్రి శ్రీనన్న దంపతులు గోమాతకు పూజ చేశారు. అనంతరం భోగి మంటను వెలిగించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెల్ల చొక్కా, తెల్ల పంచె, భుజంపై కండువాతో సంప్రదాయ బద్ధంగా కనిపించారు. తన అర్ధాంగి మాధురి కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఏమన్నారంటే.తెలంగాణా ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, శుభాలు కలగాలని ఆకాంక్షించారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఇక్కడికి వచ్చిన నా అక్క చెల్లెమ్మలు, అన్న తమ్ముళ్ళు, అవ్వాతాతలందరికీ కూడా ఈ సంక్రాంతి సందర్భంగా శుభాకాంక్షలు. మంచి జరగాలని దేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనసారా కోరుకుంటున్నాను థాంక్యూ.ఈ కార్యక్రమం అనంతరం మంత్రి శ్రీనన్న ను కాంగ్రెస్ నేతలు, యువనేతలు కలిసి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి వ్యక్తిగత సహాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి,జిల్లా మహిళా నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి, రామ సహాయం నరేష్ రెడ్డి, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా రామకృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, స్థానిక మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మండలం మాజీ ఎంపీపీలు. బానోతు శ్రీనివాస్ నాయక్, జూకూరి గోపాలరావు రామ్ సహాయం వెంకట్ రెడ్డి, ఎడవల్లి ముత్తయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, నెల్లూరి భద్రయ్య మద్ది మల్లారెడ్డి ,ఎడవెల్లి రాంరెడ్డి, రామ సహాయం బాలకృష్ణారెడ్డి, హాఫీజు ద్దీన్, మంకెన వాసు, పోటు లెలిన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మట్టే. గురవయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండ. శ్రీనివాసరావు, మండల బిసి సెల్ అధ్యక్షులు మునిగంటి రాములు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, భారీ వీరభద్రం, గుండా దామోదర్ రెడ్డి ,సూర్యనారాయణ రెడ్డి ,లింగారెడ్డి జీవన్ రెడ్డి, కేశవరెడ్డి, పెం ద్ర.అంజయ్య, మొక్క ఉపేందర్, కంచర్ల పవన్ రెడ్డి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్. సెట్ రామ్ నాయక్, చిలక బత్తిని రామారావు, బానోత్ నాగేశ్వరరావు, లింగారెడ్డి, వీరన్న, భీష్మ చారి, చందర్, బానోత్ రవి, భానోత్ నాగేశ్వరరావు, చాట్ల పరశురాం, చాట్ల సత్యనారాయణ, కొండ మైపాల్, జనార్దన్ గౌడ్, బాసు నాయక్, మంచి నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలి

-మొదటిపేజీ తరువాయి

రూపాయలు రుణమాఫీ చేశామని, సన్న రకం ధాన్యం క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అందించామని అన్నారు.

ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి 4 కొత్త పథకాలను గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయాలని నిర్ణయించి, ఈ పథకాలకు ప్రభుత్వం దాదాపు 45 వేల కోట్లకు పైగా ఖర్చు చేయబోతుందని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకు 22 వేల 500 కోట్లు, రైతు భరోసా 18 వేల కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ కోసం అదనంగా ఖర్చు చేయాల్సి ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీ మేర కట్టుబడి అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి పథకంపై సంపూర్ణంగా చర్చించి మార్గదర్శకాలు జారీ చేశామని అన్నారు.

రైతు భరోసాకు సంబంధించి వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, ఉపాధి హామీ జాబ్ కార్డ్ ఉండి భూమి లేని వ్యవసాయ కుటుంబాలు 20 రోజులు ఉపాధి హామీ పని చేసినట్లయితే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు అవుతుందని అన్నారు. ప్రతి పథకానికి లబ్దిదారులను గ్రామ సభ పెట్టి పారదర్శకంగా ఎంపిక చేయాలని అన్నారు. ఇందిరమ్మ కమిటీల సభ్యులను భాగస్వామ్యం చేయాలని, ప్రతి గ్రామ సభలో కార్యక్రమం పెట్టి ప్రభుత్వ లక్ష్యాలు తెలియజేయాలని అన్నారు. జిల్లా మంత్రి చే జాబితా ఆమోదింపచేసుకొని మంజూరు ప్రోసిడింగ్స్ అందజేయాలని అన్నారు. ఎంత మంది రైతులకు ఎంత రుణమాఫీ జరిగింది, ఎంత మంది రైతు భరోసా వస్తుంది, బోనస్ వచ్చిన రైతుల వివరాలు తెలియజేస్తు గ్రామాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు.ఖమ్మం జిల్లా ఇంఛార్జి, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ,లి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పలు గ్యారెంటీ పథకాలను అమలు చేశామని అన్నారు. పేద ప్రజలకు అత్యంత చేరువయ్యే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాలను జనవరి 26 నుంచి అమలు చేయబోతున్నామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు చేరడం ఎంత ముఖ్యమో, అనర్హులకు అందకుండా వృధా కాకుండా చూడడం కూడా చాలా కీలకమని మంత్రి తెలిపారు. భూసేకరణ జరిగిన భూములు, రాళ్లు, రప్పలు ఉన్న భూములు కాకుండా వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని అన్నారు. గత పాలకుల హయాంలో రేషన్ కార్డులు అందలేదని, అర్హులందరికీ ప్రస్తుతం రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి దేశంలో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే 10 రోజులు అధికారులు కష్టపడి గ్రామాలలో తిరిగి అర్హులను ఎంపిక చేయాలని, ఎక్కడ ఎటువంటి పొరపాటు జరగకుండా పకడ్బందీగా కార్యక్రమాల అమలు కావాలని అన్నారు. రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,లి దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రాంతంలో భారీగా నిధులు ఖర్చు చేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని, ఈ అంశాన్ని ప్రజల దృష్టికి అధికారులు ప్రజాప్రతినిధులు తీసుకుని వెళ్లాలని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి 12 వేలు అందిస్తామని, మన్మోహన్ సింగ్ నాయకత్వంలో ఆహారభద్రత చట్టాన్ని దేశంలో ప్రవేశ పెట్టామని, నూతన రేషన్ కార్డుల జారీ, కార్డులలో నూతన సభ్యుల నమోదు వివరాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ అంశంలో అధికారులు మానవీయ దృక్పథంతో పని చేయాలని, ప్రతి ఒక్కరికి 6 కీలోల సన్న బియ్యం ఉచితంగా ఇస్తామని అన్నారు. ప్రతి సంవత్సరం సన్న బియ్యం మీద 11 నుంచి 12 వేల కోట్ల ఖర్చు చేయబోతున్నా మని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 3500 ఇండ్లు చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇండ్లు మొదటి విడతలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,లి అధికారులు అప్రమత్తంగా ఉంటూ వ్యవసాయ యోగ్యం కాని భూములకు ఎక్కడా పెట్టుబడి సహాయం చేరవద్దని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి అర్హుడికి సహాయం అందేలా చూడాలని అన్నారు. లేఔట్, నాలా, భూ సేకరణ, పరిశ్రమల, మైనింగ్ భూముల సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, గ్రామ శాటిలైట్ మ్యాప్ వాడుతూ పారదర్శకంగా అర్హుల ఎంపిక ఉండాలని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు పంట వేసినా, వేయక పోయినా రైతు భరోసా అందుతుందని అన్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించాలని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహయం అందిస్తామని అన్నారు. 20 రోజులు ఉపాధి హామీ పని చేసి, గుంట భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలను గుర్తించి ఈ పథకం అమలు చేయాలని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,లి గణతంత్ర దినోత్సవ సందర్భంగా 4 పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని, దీనికి సంబంధించిన విధి విధానాలను క్యాబినెట్ ఆమోదించిందని అన్నారు. ప్రభుత్వ ఆలోచనలు అధికారులు పక్కాగా అమలు చేయాలని, ఎక్కడ ఎటువంటి తప్పు జరుగడానికి వీలు లేదని అన్నారు. 4 కార్యక్రమాలకు సంబందించి గ్రామ సభలు నిర్వహించి అర్హుల ఎంపిక పారదర్శకంగా చేయాలని అన్నారు. ప్రతి గ్రామ సభలో ఈ పథకాలు నిరంతర ప్రక్రియ అని చెప్పాలని అన్నారు. ఈ 4 పథకాలకు సంబంధించిన గైడ్ లైన్స్ పై ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించాలని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో పేదలకు కులమతాలకు అతీతంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రస్తుతం 4 లక్షల 50 వేల ఇండ్లు ఇస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ,లి ప్రభుత్వ పథకాలను విజయవంతంగా అమలు చేసేందుకు డేటా చాలా కీలకమని, అధికారులు వివరాలు సరిగ్గా నమోదు చేస్తేనే ఈ కార్యక్రమాలు విజయవంతం అవుతాయని, అధికారులు జాగ్రత్తగా పని చేయాలని అన్నారు.మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్ మాట్లాడుతూ,లి ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న గిరిజన, ఇతరులకు బ్యాంకులలో రుణాలు కూడా అందడం లేదని , దీనిని పరిష్కరించా లని అన్నారు. గతంలో దళిత బంధు వంటి పథకాలు పొందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో కాకుండా రెండో విడతలో జారీ చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభిస్తుందని అన్నారు. ఈ పథకాల అమలు సంబంధించి ప్రజలకు ఉన్న సమస్యల పరిష్కారానికి ఫిర్యాదు వ్యవస్థను కూడా జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జనవరి 24 నాటికి రైతు భరోసా లబ్దిదారుల సంబంధించి తుది జాబితా సిద్ధం చేయాలని, ప్రతి గ్రామంలో వ్యవసాయ యోగ్యమైన భూముల గుర్తించి గ్రామ సభ ద్వారా లబ్దిదారుల ఎంపిక చేయాలని అన్నారు. 2023-24 సంవత్సరానికి 20 రోజులు పని చేసిన భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి సంవత్సరానికి రెండు విడతలలో 6 వేల చొప్పున మొత్తం 12 వేలు సహాయం అందించనున్నట్లు, గ్రామ సభ ద్వారా లబ్ధిదారుల తుది జాబితా రూపొందించి, జనవరి 24 నాటికి ప్రభుత్వానికి నివేదిక అందించాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా వచ్చిన వివరాల ప్రకారం రేషన్ కార్డు లేని కుటుంబాల సర్వే చేసి అర్హులను గుర్తించాలని అన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవో, పట్టణాలలో మున్సిపల్ కమీషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని, గ్రామ లేదా వార్డు సభల ద్వారా అర్హులైన జాబితాన్ని ఆమోదింప చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే సూపర్ చెక్ కార్యక్రమం జనవరి 16 నుంచి జనవరి 19 లోపు పూర్తి చేసి జాబితా గ్రామంలో ప్రదర్శించాలని, జనవరి 20 లోపు అభ్యంతరాల స్వీకటించి, తుది జాబితా ప్రచురించాలని అన్నారు. గ్రామ/ వార్డు సభలను జనవరి 24 లోపు నిర్వహించి ప్రాథమిక క్రమంలో వ్యక్తిగత మంజూరు ఉత్తర్వులు జనవరి 26 నుంచి జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ,లి రైతులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో అధికారులు పని చేయాలని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరానికి 12 వేల ఆర్థిక సహాయం అందాలని అన్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూములు, రియల్ ఎస్టేట్, లే ఔట్ గా మారిన భూములు, మైనింగ్, పరిశ్రమల క్రింద భూములు, వివిధ ప్రాజెక్టుల క్రింద భూ సేకరణ చేసిన భూములను మినహాయించా లని అన్నారు. అనర్హులకు ప్రభుత్వ సహాయం చేరకుండా సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని అన్నారు.రేషన్ కార్డులు అర్హులకు మాత్రమే జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డుల కోసం కొత్తగా దరఖాస్తులు అవసరం లేదని, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రకారం రేషన్ కార్డు లేని అర్హులైన కుటుంబాల వివరాలు మండలాలు, గ్రామాల వారీగా మనకు చేరాయని, వాటిని సర్వే చేస్తూ రేషన్ కార్డు జారీ కోసం ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హుల ఎంపిక పారదర్శకంగా గ్రామసభ ద్వారా చేపట్టాలని అన్నారు.కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ,లి ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మొదటి దశలో అత్యంత నిరుపేదలను ఎంపిక చేసి లాటరీ పద్ధతిలో వాళ్లకు ఇండ్ల కేటాయింపు చేయాలని సూచించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించడం పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. గతంలో సింగరేణి ప్రాంతాల్లో, గిరిజన ఏరియాలలో కూడా ఇందిరమ్మ ఇండ్ల గత పద్ధతిలో మంజూరు చేయాలని అన్నారు. 40 ఏళ్ళ క్రితం అందించిన కాలనీలు ప్రస్తుతం కూలిపోయే స్థితిలో ఉన్నాయని, వారికి ప్రాధాన్యత కల్పిస్తూ ఇండ్లు మంజూరుకు అవకాశం కల్పించాలని అన్నారు. సింగరేణి క్రింద తక్కువ ఫించన్ వచ్చే వారికి కూడా రేషన్ కార్డులు జారీ చేయాలని కోరారు. ఆహార భద్రత కార్డుల ద్వారా గతం లో మాదిరి పప్పు, ఉప్పు, నూనె వంటి సరుకులు బియ్యంతో పాటు సరఫరా చేయాలని కలెక్టర్ తెలిపారు.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ,లి జిల్లా వ్యాప్తంగా గుడిసెలు వేసుకున్న ప్రజలకు స్థలానికి సర్టిఫికెట్ అందించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేలా చూడాలని కోరారు. ఒక గుంట, రెండు గుంటల భూమి ఉన్న కుటుంబాలకు కూడా కూలీలుగా గుర్తించి వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కల్పించాలని అన్నారు.పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,లి పినపాకలో అధికంగా ఏజేన్సీ ప్రాంతం ఉందని, ఇక్కడ అన్ని వర్గాల ప్రజలు ఉన్నారని, ఇక్కడ ఎస్సి, బిసి, మైనార్టీ లకు భూములు ఉన్నా పట్టాలు లేవని, వీరు క్షేత్ర స్థాయిలో సాగు చేస్తున్నారని, వీరికి కూడా రైతు భరోసా అందించాలని అన్నారు.

ఏజేన్సీ ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజలకు భూమి పోజిషన్ సర్టిఫికెట్ అందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో దివ్యాంగులకు, ఇండ్లు అగ్నిప్రమాదానికి కాలిపోయిన వారు, అత్యంత పేదలకు ప్రాధాన్యత ఇచ్చి ఎంపిక చేయాలని అన్నారు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో వచ్చిన విమర్శలు ఈసారి రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,లి గతంలో ఇందిరమ్మ ఇళ్లు క్రింద లక్ష రూపాయల సహాయం అందించామని, గతంలో మంజూరు చేసి పూర్తి కాని ఇండ్లను ప్రాధాన్యత తీసుకుని ముందు పూర్తి చేయాలని అన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేయాలని, బియ్యంతో పాటు ఇతర ఆహార పదార్థాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.అశ్వరావు పేట ఎమ్మెల్యే ఆదినారాయణ మాట్లాడుతూ,4 అద్భుతమైన కార్యక్రమాలకు అమలుకు నేడు సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమాల అమలుకు నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి, రాష్ట్ర క్యాబినెట్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏజేన్సీ ప్రాంతంలో పట్టా లేని భూములకు రైతు భరోసా అందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం రేషన్ కార్డు ప్రామాణికంగా ఉంటుందో లేదో స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు.వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, పట్టాలు లేకుండా సాగు చేస్తున్న రైతులకు రైతు భరోసా, రైతు వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు . గతంలో గిరిజన, ఇతరులకు కూడా ఇండ్లు మంజూరు చేసామని అదేవిధంగా ప్రస్తుతం కూడా అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ, అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి అర్హులకు పథకాలు అందేలా చూడాలని, ఎక్కడ ఎటువంటి అవినీతి పాల్పడటానికి వీలు లేదని అన్నారు. గతంలో అనర్హులకు జారీ చేసిన రేషన్ కార్డులు తొలగించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఐ.టి.డి.ఏ. పి.ఓ.బి. రాహుల్, ఖమ్మం సీపీ సునీల్ దత్, కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, ఉమ్మడి జిల్లాల ప్రజాప్రతినిధులు, ఉమ్మడి జిల్లాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.